## నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న మెప్మా పీడీ సోమయ్య

**నూజివీడు, న్యూస్‌టుడే :** నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన గురుతర బాధ్యత డ్వాక్రా మహిళలు తీసుకోవాలని మెప్మా పీడీ టి.సోమయ్య అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో డ్వాక్రా సంఘాల మహిళలకు నగదు రహిత లావాదేవీల విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ విధానం ఏ కోణంలో చూసినా సురక్షితమన్నారు. పైసా తీసుకు వెళ్లకుండానే చౌక ధరలు, ఇతర దుకాణాల్లో రూపే కార్డుల ద్వారా సరకులు పొందవచ్చని చెప్పారు. ఏ వస్తువైనా కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటోందన్నారు. సభ్యుల సందేహాలకు ఆయన సమాధానమిస్తూ.. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండటంతో పాటు తమ ఖాతాల్లో అవసరమైన బ్యాలెన్స్ ఉంచుకోవాలన్నారు. దీనిపై తమ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. సుమారు 700కు పైగా సంఘాలు, 7 వేల మందికి పైగా సభ్యులు ఉన్నారు. ప్రదర్శనలో కనీసం 70 మంది సభ్యులు కూడా లేకపోవడం ప్రస్తావనార్హం. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రావు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధమాన క్రికెటర్ల వేదిక

## ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్ 2016 ● కళాశాలల జట్లకు ఆహ్వానం




ఈనాడు, హైదరాబాద్

కళాశాలల క్రికెట్లో చరిత్ర సృష్టించిన ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్ మళ్ళీ వచ్చింది. యువ క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేందుకు సరికొత్తగా సిద్ధమైంది. గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డ్‌తో క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయం లిఖించిన ఈనాడు ఛాంపియన్ కప్ 10వ ఏడాది వర్ధమాన ఆటగాళ్ళను అలరించేందుకు ముస్తాబైంది. డిసెంబరు రెండో వారంలో ఆరంభమయ్యే ఈసీసీ కప్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో సందడి చేయనుంది. జూనియర్ స్థాయిలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., సీనియర్ స్థాయిలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, మెడికల్ కళాశాలలు టోర్నీలో పాల్గొనవచ్చు.

క్రికెట్‌తో పాటు వినోదం కూడా ఉండటం ఈసీసీ కప్ ప్రత్యేకత. క్రికెట్ మ్యాచ్‌ల వేదికల్లో రాక్‌బ్యాండ్, టాలెంట్ షోలతో ఎంటర్‌టైన్‌మెంట్ జోన్ ఉంటుంది. ప్రతి గంటకు ప్రేక్షకులకు బహుమతులు లభిస్తాయి. జిల్లా స్థాయిలో 10-10 ఓవర్ల ఫార్మాట్‌లో నాకౌట్ పద్ధతిలో, ప్రాంతీయ స్థాయి నుంచి ట్వంటీ20 ఫార్మాట్‌లో నాకౌట్ పద్ధతిలో డేనైట్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అంతర్ రాష్ట్ర (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) తుది దశ టోర్నీ టీ20 ఫార్మాట్‌లో లీగ్ పద్ధతిలో డేనైట్ మ్యాచ్‌లుగా జరుగుతుంది. అంతర్ రాష్ట్ర దశలో కొన్ని మ్యాచ్‌లు విజయవాడలో.. కొన్ని మ్యాచ్‌లు హైదరాబాద్‌లో నిర్వహిస్తారు. ఫైనల్స్‌కు హైదరాబాద్ వేదికగా నిలుస్తుంది. సీనియర్ విభాగంలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ విజేతకి మోటార్ సైకిల్, జూనియర్ విభాగంలో గేర్ సైకిల్ బహుమతులుగా ఉంటాయి.

**వయస్సు నిబంధనలు:**

జూనియర్స్- 18 ఏళ్ళ లోపు (01-01-1998 తర్వాత జన్మించి ఉండాలి), సీనియర్స్- 24 ఏళ్ళ లోపు (01-01-1992 తర్వాత జన్మించి ఉండాలి)

### అతిముఖ్యమైన విషయం

మ్యాచ్ సమయంలో ఇరుజట్ల ఆటగాళ్ళు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మార్క్స్ మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మెన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూస్ ధరించాలి. అన్ని విషయాలలో నిర్వాహకులదే తుది నిర్ణయం.

DIGITAL LIFE PARTNER: | POWERED BY: | DRIVEN BY: | ASSOCIATE SPONSOR:

DIGITAL PARTNER: | ADVENTURE PARTNER: | TV PARTNER: | ORGANISED BY:

**జట్ల నమోదు ఇలా:** ఈసీసీ కప్‌లో పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు మూడు డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపవలసి ఉంటుంది.

**డాక్యుమెంట్ నెం.1:** కళాశాల లెటర్ హెడ్‌పై జట్టులోని 15 మంది క్రీడాకారుల పేర్లు, ఫోన్ నంబర్లు రాసి ప్రిన్సిపల్ సంతకం, రబ్బర్ స్టాంపుతో పంపాలి.

**డాక్యుమెంట్ నెం.2:** 15 మంది క్రీడాకారుల ఫొటోలు, వారి వివరాలు, పదవ తరగతి పరీక్ష హాల్ టికెట్ నెంబరు రాసి ఫొటోలపై ప్రిన్సిపల్ సంతకం, చివరిలో ప్రిన్సిపల్ మరియు ఫిజికల్ డైరెక్టర్ సంతకం, రబ్బర్ స్టాంపుతో పంపాలి.

**డాక్యుమెంట్ నెం.3:** క్రీడాకారుల భద్రతకు సంబంధించిన డిక్లరేషన్ ఫాం చివరిలో ప్రిన్సిపల్ సంతకం, రబ్బర్ స్టాంపుతో పంపాలి. డాక్యుమెంట్ 2, 3లను ఈనాడు కార్యాలయం నుంచి పొందవచ్చు. లేదా www.eenadu.net నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ధ్రువపత్రాలు జత చేయకుండా వచ్చిన ఎంట్రీలను పరిగణించరు.

**దరఖాస్తులు పంపాల్సిన చిరునామా**

దరఖాస్తుకు చివరి తేదీ: 2-12-2016

ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్- 2016, **ఈనాడు ఆఫీసు, బెంజిసర్కిల్, పటమటలంక, విజయవాడ-520 010.**

వివరాలకు : 80085 51055 ఫోన్ నెంబర్లలో ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు సంప్రదించొచ్చు.

## హరియాణా బృందం పరిశీలన


నగదు లావాదేవీల ప్రక్రియను హరియాణా బృందానికి వివరిస్తున్న కలెక్టరు

**మర్లపాలెం (గన్నవరం), న్యూస్‌టుడే :** గన్నవరం ప్రాథమిక సహకార పరపతి సంఘం, మర్లపాలెం చౌకధరల దుకాణంలో ఆధార్ ఆధారిత ఈ పోస్, మైక్రో ఏటీఎంల ద్వారా చేపడుతున్న నగదు చెల్లింపుల ప్రక్రియను హరియాణా రాష్ట్ర ప్రభుత్వ బృందం శనివారం సాయంత్రం పరిశీలించింది. తొలుత మర్లపాలెంలోని చౌకధరల దుకాణంలో ఈ పోస్ విధానంలో ప్రజలకు సరకులు పంపిణీ చేసే ప్రక్రియను పరిశీలించారు. హరియాణా రాష్ట్ర ముఖ్యమంత్రి బృందానికి నాయకత్వం వహిస్తున్న ఓఎస్‌డీ నీరజ్ దాఫ్తార్, సభ్యులకు కృష్ణాజిల్లా కలెక్టరు బాబుఎ. ఆయా వివరాలను వెల్లడించారు. నగదు రహిత చెల్లింపులపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో 29 వేల చౌక ధరల దుకాణాల్లో నగదు రహితంగా నిత్యవసర వస్తువులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధానంలో 98శాతం మేర అమలుచేయడంలో విజయవంతమైనట్లు తెలిపారు. దీనిని దేశంలోనే మొట్టమొదటిగా ప్రయోగాత్మకంగా కృష్ణాజిల్లాలో అమలు చేశామని, ఇప్పుడు అది రాష్ట్రవ్యాప్తంగా అమలవుతోందని పేర్కొన్నారు. అనంతరం గన్నవరంలోని సహకార సంఘంలో ఆధార్ ఆధారిత ఫెర్టిలైజర్ పంపిణీని హరియాణా బృందం తిలకించారు. ఆంధ్రాబ్యాంకు మిత్రల ద్వారా మైక్రో ఏటీఎం ద్వారా నగదు పంపిణీ విధానాన్ని తెలుసుకున్నారు. గత 15 రోజులుగా 68 కొత్త ఖాతాలను ప్రారంభించటంతోపాటు రూ.40 లక్షల లావాదేవీలు చేపట్టినట్లు బ్యాంక్ మిత్ర రిజ్వానా తెలిపారు. రెవెన్యూ శాఖ కార్యదర్శి విజయేంద్రకుమార్, ఐటీ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎ. శ్రీనివాస్, అదనపు మేనేజింగ్ డైరెక్టరు దమ్మపాల్ చౌహాన్, బృంద సభ్యులు మునీష్‌చంద్ర, రమణదీప్, సమీర్ పాండే, గన్నవరం తహసీల్దారు మాధురి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

**గవర్నర్‌పేట, న్యూస్‌టుడే:** ఆదివారం సెలవు దినమైనప్పటికీ జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులు తమ బిల్లులను చెల్లించవచ్చని విద్యుత్తు ఎస్ఈ ఎం.విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. వినియోగదారులు తమ బిల్లులను చెల్లించవచ్చని ఎస్ఈ తెలిపారు.

## ఆలయంలో ఉపముఖ్యమంత్రి పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న కేఈ కృష్ణమూర్తి

**మాచవరం, న్యూస్‌టుడే:** స్థానిక ప్రఖ్యాతి శ్రీ దాసాంజనేయస్వామి వారిని ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖల మంత్రి కె.ఈ.కృష్ణమూర్తి శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ వల్లభనేని సతీష్, ఈవో నూతక్కి వెంకట సాంబశివరావు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఉపముఖ్యమంత్రితో ప్రత్యేక పూజలు చేయించి శేషవస్త్రాలను బహూకరించారు. పూజల అనంతరం కేఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మధ్య జరిగిన హుండీల లెక్కింపులో స్వామి వారికి రూ.కోటికి పైగా ఆదాయం వచ్చినట్లు పాలక మండలి అధ్యక్షుడు సతీష్ ఆయనకు వివరించారు.

## సామూహిక అత్యాచారంపై కేసు నమోదు

**అల్లాపురం (గన్నవరం), న్యూస్‌టుడే :** ఓ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన ఘటనపై గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గన్నవరం ఎస్సీ కాలనీకి చెందిన 14ఏళ్ల మైనర్‌బాలిక పట్టణంలోని ఒక వస్త్ర దుకాణంలో పని చేస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం దుకాణం నుంచి అల్పాహారం కోసం వెంకటేశ్వర సినిమాహాలు కూడలికి వచ్చింది. బాలిక ఒంటరిగా ఉండటాన్ని అల్లాపురం గ్రామానికి చెందిన యువకులు కట్టా పరుశురామ్, ఆరేపల్లి శ్రీకాంత్‌తో పాటు మరో ఇద్దరు మైనర్ బాలురు ఆటోలో వచ్చి బాలికను ఎక్కించుకుని వెళ్లారు. అల్లాపురం శివారు పొలాల్లోకి తీసుకెళ్లి ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. బాధిత బాలిక.. ఈ విషయాన్ని శనివారం తల్లికి చెప్పింది. అనంతరం గన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. విజయవాడ తూర్పు విభాగం సహాయ పోలీస్ కమిషనర్ వి.వి.భాస్కర్ గన్నవరం స్టేషనుకు వచ్చి కేసు పూర్వాపరాలను విచారించారు. గన్నవరం సీఐ అలీ కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అన్నదాత 2017 డైరీ మార్కెట్లో ఉంది




ఈ నవంబరు నుంచి డిసెంబరులోగా
అన్నదాత సంవత్సర చందా రూ.170/- చెల్లించండి.
నెలనెలా అన్నదాత సంచికలతో పాటు

అన్నదాత 2017 డైరీని ఉచితంగా అందుకోండి

చందాను మీ సమీపంలోని 'ఈనాడు' కార్యాలయంలో గానీ లేదా 'ఈనాడు ఏజెంటు'కు గానీ లేదా మీ వద్దకు వచ్చే మా ప్రతినిధికి గానీ చెల్లించి రసీదుతో పాటు 'అన్నదాత 2017 డైరీ'ని పొందండి. చందాను మాకు నేరుగా పంపేవారికి డైరీని 'రిజిష్టర్ పార్శిల్'గా పంపటానికి అదనంగా రూ.60/-లు కలిపి, మొత్తం రూ.230/-లు మనియార్డర్ లేదా డి.డి. ద్వారా పంపండి. మీ పూర్తి చిరునామా, పిన్‌కోడ్‌ను స్పష్టంగా పేర్కొనండి.

మీ చందాను పంపాల్సిన మా చిరునామా:
వసుంధర పబ్లికేషన్స్, ఈనాడు కాంప్లెక్స్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082,
ఫోన్: 040-22232223, Ext.: 4941
email: vasupubl@eenadu.net

